## అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని, తన 32 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఒక్కరి దగ్గర అయినా పనులు ఇస్తాననో, పథకాలు ఇస్తాననో ఒక్క రూపాయి తీసుకున్నట్లు నిరూపించినా ఇక్కడికక్కడే నా పదవికి రాజీనామా చేసి వెళ్లిపోతానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ చేశారు. మంగళవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో హెల్త్ సెంటర్, సీసీ కెమెరాలు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా స్వయం ఉపాధి కూరగాయల నమూనా షెడ్లు, సీసీ రోడ్స్, వైకుంఠ రథం, రచ్చబండ వంటి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్రహ్మారెడ్డి, మార్కెట్ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, సర్పంచ్లు మోహన్‌రావు, సమ్మయ్య, అరుణశ్రీ, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై
# సిపిఐ పోరాటం ఉధృతం




సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి రెడ్డి

**ప్రజాపక్షం/గార్ల :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలపై సిపిఐ నిరంతర పోరాటం చేస్తుందని,ఇకపై కేంద్ర ప్రభుత్వ విదానాలపై పోరాలకు పార్టీ శ్రేణులు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టి మండల సమితి సమావేశం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవణంలో సోనబోయిన కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కార్యదర్శి విజయసారది రెడ్డి మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీపై పూర్తి పక్షాళన చేయాలని,పేపర్ లీకేజీకి పూర్తి బాద్యత వహిస్తు కేంద్ర విధ్యాశాఖ మంత్రి రాజీనామ చేయాలని డిమాండ్ చేసారు. పెంచిన నిత్యవస ధరలను వెంటనే తగ్గించాలని అన్నారు. రాష్ట ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వృద్దులకు 4వేల పింక్షన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఇటీవల పార్టిలో చేరిన వారికి భాద్యతలను అప్పగించారు. మేదరమెట్ల గిరిప్రసాద్,భూక్య హరి నాయక్,లను సిపిఐ మండల కార్యవర్గంలోకి తీసుకున్నారు. అన్నం శ్రీనివాస్,భూక్య పూల్‌సింగ్,లను మండల సమితిలోకి తీసుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్,మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగం రమేష్,మాగం లోకేష్ ,దార్ల నాగేష, సింగు రమేష్, గుండా సుధాకర్‌రెడ్డి, చైకల భిక్షం, పాల్గోన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని తోగు గుత్తికోయ గూడాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ సందర్శించి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు అధికారులతో కలిసి గ్రామాన్ని సందర్శించిన ఎస్పీ గుత్తికోయ పెద్దలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో పసర సర్కిల్ పరిధిలోని గుత్తికోయ విద్యార్థులకు పసర సీఐ దయాకర్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు అడవీ ప్రాంతాల్లో ఉన్న గుత్తికోయ గూడెలకు అటవీ శాఖ నిబంధనల కారణంగా పూర్తిస్థాయి రహదారులు వేయడం సాధ్యం కాకపోయినా ప్రజల రాకపోకలకు అనువుగా మట్టి రహదారులు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు అలాగే అవసరమైన చోట్ల సోలార్ లైట్లు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు గుత్తికోయ ప్రజలు చత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చారని వారికి కుల ధృవీకరణ పత్రాల జారీ అంశం తమ పరిధిలో లేకపోయినా ప్రభుత్వం రాష్ట మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు అలాగే బుదవారం నిర్వహించే మెగా జాబ్ మేళాను గుత్తికోయ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారుఅనంతరం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు యువతకువాలీబాల్ కిట్ పంపిణీ చేశారు తరువాత తోగు పాఠశాల ఆవరణలో ఎస్పీ డీఎస్పీ మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్ పసర సిఐ దయాకర్ తాడ్వాయి ఎస్ఐ తాజుద్దీన్ నార్లపూర్ ఎస్ఐ కమలాకర్ పాల్గొన్నారు.

### డిజిటల్ లావాదేవీలను
# సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పిఓఎస్(పాయింట్ ఆఫ్ సేల్) యంత్రాలను సద్వినియోగం చేసుకుని డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించుకోవాలని బల్దియా ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సమాఖ్యలకు పిఓఎస్ యంత్రాలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డిజిటలైజేషన్‌ను ప్రోత్సహించేందుకు స్త్రీ నిధి ఆధ్వర్యంలో సమాఖ్యలు స్వయం సహాయక సంఘాలకు ఉచితంగా పిఓఎస్ యంత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ యంత్రాల ద్వారా సభ్యులు బ్యాంకులకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా స్త్రీ నిధి రుణాల చెల్లింపులు చేయడంతో పాటు వెంటనే రసీదు పొందవచ్చని చెప్పారు. పిఓఎస్ యంత్రాల ద్వారా స్త్రీ నిధి రుణాలను సులభతరంగా, పారదర్శకంగా చెల్లించుకోవచ్చని పేర్కొన్నారు. ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ప్రస్తుతం హనుమకొండ పరిధిలో 56, వరంగల్ పరిధిలో 45 పిఓఎస్ యంత్రాలను పంపిణీ చేస్తున్నామని, భవిష్యత్తులో అన్ని సమాఖ్యలకు ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పిఓఎస్ యంత్రాల వినియోగంపై సభ్యులు సాంకేతిక అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. బ్యాంక్ లింకేజీలు, రుణాల వసూళ్లు, నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్(ఎన్‌పిఏ) తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ విషయంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు చొరవ చూపాలని కలెక్టర్ అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్త్రీ నిధి రుణాల అమలులో నగరం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, ఈ సారి జాతీయ స్థాయిలో కూడా అవార్డు సాధించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రుణాల ప్రయోజనాలను కేవలం రెగ్యులర్ స్వయం సహాయక సంఘాలకే పరిమితం చేయకుండా ఇతర అర్హులైన గ్రూపులకు కూడా విస్తరించాలని, మరింత మంది మహిళలను ఆర్థిక సాధికారత దిశగా ముందుకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ సైదిరెడ్డి, మేనేజర్ కపిల్, టిఎంసి రమేష్, అసిస్టెంట్ మేనేజర్లు వెంకట్, సుప్రియ, సతీష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రవీణ్, రజిత, శ్రీలత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/కొడకండ్ల:** గ్రంథాలయాలను విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్వహణ మెరుగుపడాలని సిబ్బందికి సూచించారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దృష్టికి ఈ సమస్యలను తీసుకుపోయి ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ ద్వారా మరిన్ని సైకర్యాలను పాఠకులకు అందిస్తామని తెలిపారు. ఆన్ డిమాండ్ ఉద్వారా పాఠకులకు కావాల్సిన పుస్తకాలు అందుతాయన్నారు. ఈ సేవలకు గాను సభ్యత్వ నమోదుచేసుకోవాలని కోరారు. తాగునీరు, కరెంటు సరఫరా, మూత్రశాల నిర్వహణ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చేర్పించాలి




**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని ఇలాంటి అవకాశాలను విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శోభారాణి, సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, శ్రీనివాస్, విజేందర్, మంజుల, పాఠశాల చైర్మన్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు డివిజన్‌లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాహనం

**ప్రజాపక్షం/ములుగు:** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన వేగవంతమైన సేవలు అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో మంజూరైన ఇసుజు డి మ్యాక్స్ ఎస్ క్యాబ్ ఎమర్జెన్సీ రెసాన్స్ టీమ్ ఈఆర్‌టీ వాహనాన్ని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి భిక్షపతి మంగళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయలు బ్రేక్‌డౌన్ పరిస్థితులు నిర్వహణ పనులు దెబ్బతిన్న డీటీఆర్‌ల తరలింపు వినియోగదారుల ఫిర్యాదుల వంటి అత్యవసర సేవలను మరింత వేగంగా అందించేందుకు ఈ వాహనం ఉపయోగపడుతుందని తెలిపారు ములుగు డివిజన్ పరిధిలోని మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యుత్ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో ఈ వాహనం కీలక పాత్ర పోషిస్తుందని పేరొన్నారు విద్యుత్ సరాఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసి వినియోగదారుల సంతృప్తిని పెంపొందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మహేందర్ ఏఈ కమర్షియల్ కృష్ణారావు ఏఈ టెక్నికల్తో ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వల్భాపూర్ విద్యార్థుల సమస్యలపై ఎన్‌హెచ్ అధికారుల సానుకూల స్పందన

### ప్రత్యేక శ్రద్ధ చూపిన గ్రామ ఉపసర్పంచ్ అనిల్ కుమార్



**ప్రజాపక్షం/ ఎల్కతుర్తి :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామ సమీపంలోని ఎస్ఆర్ఆర్ ఫార్మసీ కళాశాల వద్ద విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎన్‌హెచ్ అధికారులు సానుకూలంగా స్పందించారు.గ్రామ ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మంగళవారం జాతీయ రహదారి అధికారులను కలిసి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.కళాశాల ముందు ఉన్న డివైడర్ కారణంగా బస్సులు ఫ్లైఓవర్‌పై నుంచి వెళ్లిపోతుండటంతో విద్యార్థులు కళాశాల వద్ద దిగలేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.దీంతో డివైడర్ కటింగ్ చేయడంతో పాటు విద్యార్థుల కోసం బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే వల్భాపూర్ గ్రామానికి ఏర్పాటు చేయాల్సిన సైన్‌బోర్డును పొరపాటున కోతులనడుమ పేరుతో ఏర్పాటు చేసిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, గ్రామం పేరుతో సరైన నేమ్‌బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామానికి సంబంధించిన ఇతర రహదారి సమస్యలను కూడా అధికారులకు వివరించారు.ఈ అంశాలపై స్పందించిన ఎన్‌హెచ్ అధికారులు డివైడర్ కటింగ్, నేమ్‌బోర్డు ఏర్పాటు, బస్ షెల్టర్ నిర్మాణం వంటి అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంబాల అనిల్ కుమార్, వార్డ్ సభ్యుడు అంబాల కిషోర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహించిన రెడ్ క్రాస్

### రక్తదాతలకు ప్రపంచ రక్తదాతల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్




**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భవన్, హనుమకొండలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయ్ హాజరయ్యారు.కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ భవన్‌లో నిర్వహిస్తున్న తలసేమియా సెంటర్‌ను సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం తలసేమియా బాధిత చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి వారికి అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. తలసేమియా రోగులకు నిరంతర రక్త సరఫరా, వైద్య సేవలు, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్న రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న రక్తకేంద్రం, తలసేమియా సెంటర్, జనరిక్ మెడికల్ షాప్ రాష్ట్ర స్థాయిలో విశిష్ట సేవలను అందిస్తున్నాయని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. వరదలు, ప్రకృతి వైపరీత్యాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు నిత్యావసర వస్తువులు, ఆరోగ్య సేవలు, సహాయక చర్యలు అందించడంలో రెడ్ క్రాస్ అత్యున్నత సేవ అని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వాహకులు, రెడ్ క్రాస్ సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** విద్యార్థుల్లో పఠనా సక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ప్రముఖ సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్, ఐ లవ్ రీడింగ్..ఐ లైక్ లైబ్రరీ ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రంథాలయానికి తెలుగు సాహిత్యానికి సంబంధించిన విలువైన పుస్తకాలను బహూకరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకర జ్యోతి పుస్తకాలను స్వీకరించి మాట్లాడుతూ, సమాజంలో పఠన సంస్కృతిని పెంపొందించేందుకు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి పుస్తకాల విరాళాలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థుల్లో విజ్ఞాన విస్తరణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.పుస్తకాల విరాళం అందించిన నిమ్మల శ్రీనివాస్ సేవాభావాన్ని కళాశాల తరపున అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధ్యక్షులు డాక్టర్ ప్రవీణ్, కళాశాల పీఆర్‌ఓ డాక్టర్ ఆదిరెడ్డి, గ్రంథాలయ అధికారి నరసయ్య, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హైపో-ఆర్ట్ ద్వారా వృద్ధులు, క్లిష్టమైన క్యాన్సర్ రోగుల చికిత్స




**ప్రజాపక్షం /హనుమకొండ టౌన్ :** హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ సరికొత్త విప్లవాత్మక సాంకేతికత అయిన ఎం ఆర్ లైనకు ద్వారా హైపోఫ్రాక్షనేటెడ్ అడాప్టివ్ రేడియేషన్ థెరపీ హైపో హార్ట్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. వృద్ధులకు, ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న క్లిష్టమైన క్యాన్సర్ రోగులకు చికిత్స అందించడంలో ఈ అత్యాధునిక సాంకేతికతను భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా యశోద హాస్పిటల్స్ ప్రవేశపెట్టిందని యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్ కారుమంచి తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ వయస్సు పైబడటం లేదా ఇతర సంక్లిష్ట వైద్య చరిత్రలు ఉన్నప్పటికీ ఇప్పుడు క్యాన్సర్ కు సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని పేర్కొన్నారు. గతంలో వృద్ధులలో లేదా ఇతర తీవ్రమైన అనారోగ్యాలు ఉన్నవారిలో ముదిరిన క్యాన్సర్ కణితులకు చికిత్స చేయడం చాలా సవాలుతో కూడుకున్నదిగా ఉండేదని, సాంప్రదాయ దీర్ఘకాలిక రేడియేషన్ విధానాలవల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉండేదన్నారు. ఈ అధునాతన హైపోఆర్ట్ చికిత్సను సురక్షితంగా అందించడా నికి డాక్టర్ కరుమంచి అత్యంత ఆధునికమైన ఎమ్మార్ లింక్ యంత్రాన్ని ఉపయోగిస్తున్నారని, ఈ సిస్టమ్ హైఫీల్డ్ ఎమ్మారై స్కానర్ ద్వార కనుక్కొని చికిత్స అందిస్తారన్నారని తెలిపారు.

## రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**ప్రజాపక్షం / వేలేరు :** రైతుల సంక్షేమం,వ్యవసాయాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమపథకాలు సకాలంలో అందాలంటే వేలేరు మండల రైతులందరూ తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వేలేరు మండలవ్యవసాయశాఖ అధికారి కవిత మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈసంధర్భంగా కవిత మాట్లాడుతూ వేలేరు మండలంలో 9065,మంది రైతులు ఉండగా అందులో 7322,మంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఇంకా 1742 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని అన్నారు.సకాలంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమపథకాలకు అనర్హులు అవుతారని అన్నారు.మండలంలోని రైతులు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ఈపథకం కింద అర్హులైన రైతులకు సంవత్సరానికి రూ,6000 చొప్పున మూడు సమాన వాయిదాలలో నేరుగా వారి బ్యాంక్ ఖాతాలోకి జమచేయడం జరుగుతోందని ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన.ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన పథకాలు అందిస్తోందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు బంధు(వ్యవసాయ పెట్టుబడి సాయం)ఎకరాకు రూ,5,000, చొప్పున ఏడాదికి ఎకరాకు రూ,10,000 నేరుగా రైతుల ఖాతాలో జమకావడం జరుగుతోందని రైతు భీమా..రైతుకుటుంబాలకు సామాజిక భద్రత కల్పించేందుకు ఈభీమాపథకం ఉపయోగపడడమే కాకుండా యూరియా,రసాయన ఎరువులు కొనుగోలుకు అర్హులు అవుతారని తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను తప్పని సరిగా చేయించుకొని ఈసదావకాశాన్ని వేలేరు మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి కవిత తెలిపారు.

## తమ్మడపల్లి జి చుట్టూ గ్రామాలను కలుపుతూ లింక్ రోడ్డు నిర్మించాలి




**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికి చుట్టూ ఉన్న షాపల్లి, రాగాపురం, ఓబులాపురం గ్రామాలను కలుపుతూ లింకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యేకు సీపీఐ గ్రామ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ గ్రామ కార్యదర్శి, మండల కార్యవర్గ సభ్యులు వడ్లకొండ సుధాకర్ మాట్లాడుతూ గ్రామాలను కలుపుతూ లింకు రోడ్డు నిర్మాణం పూర్తి స్థాయిలో లేకపోవడం వలన రవాణా సౌకర్యాలు ఇబ్బందిగా ఉన్నాయన్నారు. దీంతో చుట్టూ గ్రామాలను తిరిగిపోవడం వలన ప్రయాణ సమయం, ఖర్చులు కూడా పెరిగే భారం అవుతున్నాయన్నారు. గ్రామంలో సీసీ రోడ్డు పూర్తిస్థాయి నిర్మాణం చేపట్టాలన్నారు. లేదంటే గ్రామస్థులను సమీకరించి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా, అజయ్, విష్ణు, పెద రాములు, సోమయ్య, నూర్ నిషా, ఎల్లమ్మ, శోభ, పద్మ, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలో ఆల్వాల బ్రదర్స్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆల్వాల రమేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి కేక్ కటింగ్ చేయించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మరెన్నో ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల స్వామి, అల్వాల పరుశరాములు, రాజు, మహేందర్, అనిల్ కుమార్, రమేష్, రాజు, అజయ్ కుమార్, పరుశరాములు, విష్ణు, ప్రదీప్, మహేష్, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కామారం ఆశ్రమ పాఠశాల నిర్లక్ష్యంపై తుడుందెబ్బ ఆందోళన

## విద్యార్థులు భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిండెంట్ ఆగబోయిన రవి

**ప్రజాపక్షం/గూడూరు:** గంగారం మండలంలోని కామారం గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల గత 12 సంవత్సరాలుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురువుతోందని దీంతో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ విద్యార్థులు విద్యాభ్యాసంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి ఆరోపించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమన మాటాలడుతూ ఈ ప్రాంతా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో కామారం గ్రామంలోఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేసినప్పటికి ప్రస్తుతం అది తన లక్ష్యాన్ని నెరవేర్చలేని స్థితికి చురుకుందని అన్నారు. ఒకప్పుడు ఉపాధ్యాయులు పాఠశాల ప్రాంగణంలోనే నివసిస్తూ అంకితభావంతో పనిచేయడం వల్ల విద్యార్థులకు ప్రయోజనం చేకూరిందని కానీ ప్రస్తుతం బోధనా బోధనేతర సిబ్బంది కోరతతో పాటు విధులు పట్ల నిర్లక్ష్య ధోరణి కారణంగా పాఠశాల క్రమంగా నిర్వీర్యమవుతోందని విమర్శించారు.పాఠశాల లో పనిచేసూప కొంతమంది సిబ్బంది వారాల వారీగా విధులకు హాజరువుతూ భాధతారాహిత్యంగా వ్యవహరిస్తుండటంతో విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని పెర్కోన్నారు. అంతేకాకుండా విద్యార్థుల చేరికలను పెంచేందుకు అధికారులు ఎలాంటి ప్రత్యేక చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి ఈ విధ్యా సంవత్సరంలోనే చిత్తశుద్ధితో పనిచేసే భోధనా బోధనేతర సిబ్బందిని నియమించి పాఠశాలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.లేదంటే కొత్తగూడ మండల కేంద్రంలో ఆశ్రమ పాఠశాల లేకపోవడంతో పాటు స్పోర్ట్స్ స్కూల్లో విద్యార్థుల సంఖ్య పరిమితంగా ఉండటం వల్ల రెండు మండలాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కామారం ఆశ్రమ పాఠశాలను కొత్తగూడ స్పోర్ట్స్ స్కూల్లో ఖాళీగా ఉన్న భవనాల్లో కొనసాగించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. రెండు మండలాల గిరిజన విద్యార్థులకు స్థానికంగానే విద్యావకాశాలు కల్పించి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని నివారించాలని ఆగబోయిన రవి ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తొర్రూరు సొసైటీని సందర్శించిన కర్నూలు బృందం



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా బృందం సందర్శించారు. మంగళవారం తొర్రూరు పిఏసి ఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు అధ్యక్షతన సొసైటీ అభివృద్ధిపైన ప్రజెంటేషన్ ఇచ్చారు. కర్నూలు జిల్లా డిసిసి బ్యాంక్ సిఇఒ రామాంజనేయులు, డిజిఎం ఉమామహేశ్వర్‌రెడ్డి, డిపిఎం రంగనాథ్, మామిండ్లపాడు పీఏసీఎస్ చైర్మన్ సూర్యప్రకాశ్‌రెడ్డి, పసుపల్ల పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాములు, వెల్దుర్తి పిఎసిఎస్ చైర్మన్ రమాకాంత్‌రెడ్డి, నందికొట్కూరు పిఎసి ఎస్ చైర్మన్ ముత్రాజ్ వలి, సిఎం ఆపరేషన్ సెక్షన్ అధికారి రాఘవేంద్ర, సిఎం పిడిసి సెక్షన్ ప్రతినిధి ఇందిరా ప్రియదర్శిని, ఎల్టీ సెక్షన్ అధికారి పద్మావతి, ఎఎంపిడిసి సెక్షన్ అధికారి ఎండి.ముష్రత్, ఏఎం ఓఆర్ సెక్షన్ అధికారి కరిష్మా, ఎసిఎపిడిసి సెక్షన్ అధికారి మమత, సీఎం కోయల కుంట్లబ్రాంచ్ మేనేజర్ అమర్‌నాథ్‌రెడ్డి, చాగలమర్రి పీఏసిఎస్ సిఇఒ ఉపేంద్రకుమార్‌రెడ్డి, భానుమకుల పిఎసి ఎస్ సిఇఒ ఎండి.షమీర్, ఆత్మకూర్ పిఎసిఎస్ సిఒ ప్రసన్నకుమార్‌ల బృందం స్టడీ టూర్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో స్వల్ప కాలంలో గొప్ప అభివృద్ధిని సాధించిన సొసైటీగా గుర్తింపు పొందిన తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి సంఘం అభివృద్ధికి గల కారణాలను ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు. సొసైటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చి పాలకవర్గాన్ని అభినందిస్తూ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఇఒ శ్రీనివాస్, సంతోశ్, యాకయ్య, నవీన్, ఉపేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంటు స్తంభాన్ని ఢీ కొని యువకుడు మృతి

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని పాటిమీద తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ధరవత్ వీరన్న (34) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు గూడూరు ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గూడూరు మండలం పాటి మీద తండా గ్రామానికి చెందిన వీరన్న రోజువారీ మాదిరిగానే సుతారి పనికి వెళ్లి రాత్రి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో వారి ఇంటి సమీపంలో ఉన్న కరెంట్ స్తంభాన్ని బలంగా ఢీ కొన్నాడు ప్రమాదం తీవ్రంగా ఉండటంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడి భార్య ధరావత్ మౌనిక ఇచ్చిన ఫిర్యాధు మేరకు గూడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. మృతుడు కుటుంబానికి ఆధారంగా ఉండటంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# అడవిలో అమర్చిన ఉచ్చులో పడి గేదె మృతి

## లక్షరూపాయల విలువైన పాడి పశువు కోల్పోయిన రైతు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు అటవీ రేంజ్ పరిధిలోని బీట్ కంపార్ట్‌మెంట్ నంబర్1005 లో ఉన్న పాటిమీద గూడెం గ్రామ సమీపంలోని గండి చెరువు అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు అమార్చిన ఉచ్చులో పడి ఓ గేదె మృతి చెందిన సంఘటన మంగవారం వెలుగులోకి వచ్చింది. అటవీ అధికారుల వివరాల ప్రకారం మచ్చర్ల గ్రామానికి చెందిన తక్కలపల్లి సంపత్ రావు అనే గేదె గత శుక్రవారం నుంచి కనిపించకుండా పోయింది. కాగా అటవీశాఖ సిబ్బంది పెట్రోలింగ్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున అటవీ ప్రాంతాంలో ఉచ్చులో చిక్కుకుని చనిపోయిన స్థితిలో గుర్తించారు.గేదె రెండు రోజుల క్రితమే మృతి చెందినట్లు అధికారులు భావిస్తున్నారు.మృతి చెందిన పాడి పశువు విలువ సుమారు రూ 1 లక్ష ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘనా స్థలాన్ని పరిశీలించి పరిసర ప్రాంతాల్లో మరిన్ని ఉచ్చులు లేదా కరెంటు తీగలు అమార్చానా అనే కోణంలో తనిఖీలు నిర్వహించారు. అయితే అక్కడ ఇతర ఉచ్చులు ఏవీ గుర్తించలేదని అధికారులు తెలిపారు. గూడూరు రేంజ్ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ అడవుల్లో వన్యప్రాణులు లేదా ఇతర జంతువులను వేటాడేందుకు ఉచ్చులు కరెంట్ తీగలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు గ్రామస్థులు సహకరించి ఉచ్చులు ఏర్పా టు చేసే వ్యక్తుల వివరాలను అటవీ శాఖకు తెలియ.ఏయాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# గెండెంగా గ్రామంలో పెవేట్ స్కూల్ వాహనాలకు నో ఎంట్రీ

## గ్రామపంచాయతీ తీర్మానానికి గ్రామస్థుల మద్దతు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని గుండెంగా గ్రామంలో ప్రైవేట్ పాఠశా ల వాహనాల రాకపోకల ను గ్రామపంచాయతీని షేధించింది. ఈ మేరకు గ్రామపంచాయతీ ప్రత్యేక సమావేశంలో తీర్మానం చేసి సంబంధిత స్కూల్ వాహనాల నిర్వాహకులకు నోటిసులు జారీ చేసినట్లు గ్రామ సర్పంచ్ బోడ రాజి తెలిపారు. గ్రామ ప్రజల అభిప్రాయాలు పిల్లల భద్రత గ్రామంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమే వెల్లడించారు. గ్రామ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోని గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించిందన్నారు. ఈ నిర్ణయాన్ని గ్రామంలోని ప్రజాప్రతినిధులు పెద్దలు స్వాతితించారు. మాజీ ఎంపీటీసీ బోడ కిషన్ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అకావక్షలకు అనుగుణంగా గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ మంజుల వార్డు సభ్యులు గ్రామపెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్




**ప్రజాపక్షం/కేసముద్రం:** కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం రాత్రి కుండే నరేష్(32) హత్య కేసును కేసముద్రం పోలీసులు ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. కేసముద్రం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో సిఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్ తో కలిపి వివరాలు వెల్లడించారు. ఉప్పరపల్లి గ్రామంలో హత్యకు గురైన మృతుడి తండ్రి అయిలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసముద్రం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మంగళవారం కేసముద్రం సీఐ వై.సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్, సిబ్బంది కేసముద్రం గ్రామ శివారులోని కోరుకొండపల్లి క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, కేసుకు సంబంధించిన నిందితులు అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో కంకల కుమారస్వామి(46), కుండే అనూష (29), కంకల కలమ్మ (40) లను అదుపులోకి తీసుకుని విచారించగా కుటుంబ కలహాలు, మృతుడి మద్యపానం, భార్యపై తరచూ శారీరక, మానసిక వేధింపులు, ఇతర మహిళలతో సంబంధాలపై వివాదాల కారణంగా గత కొంతకాలంగా కుటుంబంలో తీవ్ర విభేదాలు కొనసాగుతున్నాయని, కుటుంబ వివాదం నేపథ్యంలో సోమవారం పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ అనంతరం ఇంటికి వెళ్తున్న సమయంలో కూడా మృతుడు నిందితులతో గొడవపడగా, ముందస్తు పథకం ప్రకారం ఇనుప రాడ్డుతో సోమవారం రాత్రి మృతుడు ఇంటి వద్దకు వచ్చి గొడవ సృష్టించిన సమయంలో అతడిని ఇనుప రాడ్డుతో తలపై పలుమార్లు కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు నిందితులు విచారణలో ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు. హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్డు, పరారయ్యేందుకు ఉపయోగించిన మోటార్ వెహికిల్ ను స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేసి, కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరుపరిచినట్లు తెలిపారు.

# తాడిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి మృతి

**ప్రజాపక్షం/కేసముద్రం:** తాడిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన కేసముద్రం మండలం కల్వల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన వేముల చిన్న మల్లేశం ఉదయం కల్లు గీసేందుకు కల్వల గ్రామ శివారు మెరుగు సాయిలు చెలక వద్ద తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి తాడిచెట్టు పైనుంచి కింద పడి మృతి చెందాడు. మృతుని కుమారుడు వేముల శ్రీనివాసు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతికిరణ్ తెలిపారు.

# వ్యవసాయ రంగంలో పురోభివృద్ధి సాధించేలా ప్రణాళిక సిద్ధం చేయాలి

## ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** వ్యవసాయ రంగంలో మహబూబాబాద్ జిల్లా పురోభివృద్ధి సాధించేలా సీజన్ ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అభివృద్ధి, వానాకాలం సీజన్, సంక్షేమ పథకాల అమలు, జిల్లా ప్రధాన ఆసుపత్రి అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ వానాకాలానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల స్టాక్, సరఫరా, నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చెరువులు, కాలువలు, మిషన్ కాకతీయ పనుల పురోగతి. చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు వాతావరణ సమాచారం, సాగు సలహాలు ఎస్ఎంఎస్/వాట్సాప్ ద్వారా పంపే ఏర్పాట్లు చేయాలని అన్నారు.మండల స్థాయి రైతు వేదికల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించి అధిక లాభాలు కలిగిన పంటలు పండించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పనులు, కొత్త మెడికల్ కాలేజీ నిర్మాణం, ఓపి విభాగాల పనితీరుపై వైద్య ఆరోగ్య శాఖ పై వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరస్తుందని అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రైతు బీమా, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, 6 గ్యారంటీల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు, జిల్లాలో మంజూరు అయిన సాంకేతిక కారణాలతో ఆగిపోయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో సమస్యలను వెంటనే పరిష్కరించాల్సని అన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ప్రజారోగ్యం ప్రభుత్వ ప్రాధాన్యత. ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికీ మర్యాదపూర్వకంగా, వేగంగా వైద్యం అందాలి. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పీడీ, పురుషోత్తం, మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు రాజేశ్వరి, గణేష్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కేవలం ప్రకాష్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పసర పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ మంగళవారం నాడు అధికారులతో కలిసి పసర పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎస్పీ స్టేషన్ లో ఐదు ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని రిసెప్షన్ సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు వెంటనే సహాయం అందించాలి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈతనిఖీ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్ పసర సిఐ దయాకర్ ఎస్ఐ తాజుద్దీన్‌లు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు, బైక్ సీజ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల పరిధిలోని కొలనుపాక శివారు వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, వాటికి ఎస్కార్ట్‌గా వస్తున్న ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్ సైకిల్‌ను నారాయణపురం గ్రామంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొలనుపాకకు చెందిన ట్రాక్టర్ యజమానితోపాటు ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం కొలనుపాక శివారు వాగు నుండి బొందుగుల గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో నారాయణపురం గ్రామ పరిధిలో ఇసుకతో వెళ్తున్న రెండు ట్రాక్టర్లను, వాటి ముందు వెళ్తున్న బుల్లెట్ బైక్‌ను పట్టుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్నందుకు గాను ట్రాక్టర్ల యజమాని, డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ వివరించారు మండల పరిధిలో ఎక్కడైనా అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు లేదా రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే తక్షణమే పోలీసు శాఖకు తెలియజేయాలని ఎస్ఐ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడుతాయన్నారు.

## కొడవటూర్‌లో గ్రామ పంచాయతీ అవినీతి ఆరోపణలపై విచారణ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొడవటూర్ గ్రామ పంచాయితిలో 2012 నుండి 2021 వరకు జరిగినటు ఆరోపణలు ఉన్న అవినీతి అక్రమాలు, నకిలీ బిల్లుల వ్యవహారంపై జిల్లా యంత్రాంగం విచారణ చేపట్టింది. గ్రామ పంచాయితిలో జరిగిన అక్రమాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ గత ఐదేల్ల కాలంలో విచారణ నిర్వహించిన కొంత మంది అధికారులు హైకోర్టు, లోకాయుక్తకు తప్పుడు నివేదికలు సమర్పించారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు మరోసారి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఆడిట్ అధికారి దేవేందర్, ఇంచార్జి డీపీవో వెంకట్ రెడ్డి, రఘురామ కృష్ణ, పంచాయితి కార్యదర్శి వీరస్వామి సమక్షంలో గ్రామ పంచాయితి రికార్డులు, బిల్లులు, అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలపై విచారణ నిర్వహించారు. గ్రామ పంచాయితిలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, ఫిర్యాదిదారులు కోరుతున్నారు.

### యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ టీం

## సభ్యులను అభినందించిన కలెక్టర్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సుబేదారి, హనుమకొండలో మంగళవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 2025– 2026 సంవత్సరంలో రక్తదాన శిబిరాల ద్వారా అత్యధికంగా (107) యూనిట్లు రక్తాన్ని సేకరించి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటరమణారెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ.వీ శ్రీనివాస్ రావు జిల్లా స్థాయి ఉత్తమ ఎన్జీవో అవార్డును యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు అందించడం జరిగింది. తమకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా రక్తదాతలకు ఈ అవార్డును అంకితం.




ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటరమణారెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈ.వీ శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), గుల్లెపెల్లి శివ కుమార్ (రెడ్ క్రాస్), పోలీస్ కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, ఉప్పరపల్లి రాజ్ కుమార్,ఊరటి రవి కుమార్, అలువాల పృధ్వి , పల్లె రాజిరెడ్డి, మూనిగల రాము, గజ్జెల సుమన్ పాల్గొనడం జరిగింది.

## డిసిసిబి ఆధ్వర్యంలో ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత శిబిరం

**ప్రజాపక్షం/హసనపర్తి :** వరంగల్ డీసీసీ బ్యాంక్ నూతనంగా ఏర్పాటు చేసిన హసనపర్తి శాఖ ఆధ్వర్యంలో, నాబార్డ్ ఆర్థిక సహకారంతో గంటూరుపల్లి గ్రామంలో ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత శిబిరం (ఎఫ్ డీఎల్ సీ) విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కస్తూరి వెంకటేష్ మాట్లాడుతూ పొదుపు ప్రాముఖ్యత, బ్యాంకు ఖాతాల వినియోగం, డిజిటల్ బ్యాంకింగ్, కేవైసీ, రీకేవైసీ నవీకరణ,పిఎం జేజేబీవై పిఎంఎస్ బీవై వంటి సామాజిక భద్రతా పథకాలు, బ్యాంకులో అందుబాటులో ఉన్న అధిక వడ్డీ డిపాజిట్ పథకాలు, లాకర్ సదుపాయం, వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలపై అవగాహన కల్పించారు.అదే విధంగా రుణాలను సకాలంలో చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు, బకాయిలు లేదా చెల్లింపుల ఆలస్యం వల్ల సిబిల్ స్కోర్‌పై పడే ప్రభావం, భవిష్యత్తులో రుణాల మంజూరుపై ఏర్పడే ఇబ్బందుల గురించి ప్రజలకు వివరించారు.ముఖ్య అతిథులుగా గంటూరుపల్లి సర్పంచ్



చల్లా రాకేష్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొని గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. హసనపర్తి పీఏసిఎస్ కార్యదర్శి సింగిరెడ్డి శ్రీనివాస్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.రైతులు, మహిళలు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకొని పొదుపు అలవాటును పెంపొందించుకోవాలని, ప్రభుత్వ బీమా పథకాలలో చేరి ఆర్థిక భద్రతను పొందాలని నిర్వాహకులు సూచించారు.

## ఉపాధి హామీ పనుల్లో ఫోటో యాప్ వల్ల కూలీలకు ఇబ్బందులు

**ప్రజాపక్షం/మంగపేట:** మండలం లోని 25 గ్రామ పంచాయతీ లలో దోమేడ నిమ్మగూడెం కొత్తూరు మొట్లగూడెం బాలన్నగూడెం గ్రామాలు ముఖ్యంగా ఒక్కొక్క గ్రామ పంచాయతీ కి గ్రామానికి కూలీలు 150 నుండి 250 కూలీలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల వద్ద తప్పనిసరి చేసిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ( యన్ యం యం యస్ ) ఫోటో యాప్ వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల గ్రామాలు, అటవీ ప్రాంతాల్లో సెల్ టవర్ లేక సిగ్నల్ లేకపోవడంతో ఫోటోలు అప్‌లోడ్ కావడం లేదు. ఉదయం మధ్యాహ్నం రెండుసార్లు జియో ట్యాగ్ ఫోటో తీయాలి. సిగ్నల్ లేక ఫోటో పడకపోతే ఆ రోజు హాజరు పడటం లేదు. ఫోటో అప్‌లోడ్ కాకపోతే మస్టర్ రోల్ జనరేట్ కావడం లేదు. దీంతో వారం వారం రావాల్సిన కూలీ డబ్బులు నెలలు గడుస్తున్నా పడటం లేదు. చాలా



మంది మేట్ల దగ్గర స్మార్ట్‌ఫోన్లు లేవు. ఈ సమస్యలపై స్పందించిన ఉపాధి హామీ కూలీలు కూలీ పని చేసి కూడా ఫోటో పడలేదని డబ్బులు రావడం లేదు. సెల్ ఫోన్ సిగ్నల్ కోసం కొండలు, గుట్టలు ఎక్కాల్సి వస్తోంది. అధికారులు సాంకేతిక సమస్యలను దృష్టిలో పెట్టుకుని, కూలీలకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయ విధానం అమలు చేయాలని లేదా నెట్‌వర్క్ లేని ప్రాంతాలకు యాప్ నుంచి మినహాయింపు ఇవ్వాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గ్రామాభివృద్ధికి దోహద పడాలి

**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండవ రోజు వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ శేషాద్రి విచ్చేసి మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఎన్నికైన పాలక వర్గ వార్డు సభ్యులందరికీ శుభాకాంక్షలు అని తెలుపుతూ,మీరు ఎన్నికై 6 నెలలు గడుస్తుంది రాబోయే 4సంవత్సరాల 6 నెలల సమయంలో మీరు ఏ విధంగా ఉండాలి గ్రామ పంచాయతీలలో ఎన్ని రకాల నిధులు ఉంటాయి అని ఏ విధంగా ఖర్చు చేయాలని, మీ యొక్క విధులు,బాధ్యతలు ఖచ్చితంగా తెలుసుకోవాలని మీ యొక్క గ్రామాలను ఆదర్శ గ్రామాలు (గ్రామ పంచాయతీ) లుగా తీర్చిదిద్దుటకు పాటుపడాలని తెలియజేశారు.15వ ఫైనాన్స్ నిధులతో పాటు 16వ ఫైనాన్స్ నిధులు కూడా



రాబోతున్నాయి వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో ఈ శిక్షణ కార్యక్రమంలో అన్ని గ్రామాల వార్డు సభ్యులు హాజరు కావాలని మీ గ్రామ అభివృద్ధికి దోహద పడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీవో మార్గవి రెడ్డి, ట్రైనర్స్ లావుడ్య సాంబశివరావు, వలుస తిరుపతి, వేల్పుల సంతోష్, సాయబోయిన కిరణ్, వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను యువతీ యువకులు వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా నిరుద్యోగ యువతి,యువకులకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చొరవతో దాదాపు 70 ప్రైవేట్ కంపెనీలతో ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోనీ ఏంఆర్ ఫంక్షన్ లో జిల్లా పోలీస్ శాఖ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా యువతకి మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్న సందర్భంగా మంగపేట మండలంలోని నిరుద్యోగ యువతి యువకులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బాడీషా ఆదినారాయణ అన్నారు. మంగపేట మండల యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్ర మంత్రి సీతక్క కృషి చేస్తున్న మంచి అవకాశాన్ని మంగపేట మండల యువతి యువకులు ఉపయోగించుకుని తల్లి తండ్రులకు బాసటగా నిలవాలని కోరారు.

## హేమాచలుని సన్నిధిలో ఎండోమెంట్ అధికారులు

**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణలో యాదగిరి గుట్ట తర్వాత రెండవ యాదగిరి గుట్టగా పిలువబడే మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు హేమాచల గుట్టల్లో వెలసిన శైవ క్షేత్రం హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల దేవస్థానంలో మంగళవారం దేవాదాయ దర్మదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు దార్మిక అడ్వైజర్ గోవిందా హరి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ని ధర్శించుకున్నారు. ముందుగా దేవస్థానం కార్యనిర్వణాధికారి యం.వీరస్వామి అలయ అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ స్వాగతం పలికారు. తరువాత వారి పేరు మీద గర్భలయంలో స్వామి వారికీ అర్చన చేసి స్వామి వారి విశిష్ఠత వివరించి చింతామణి దైతా అమ్మవార్ల మహిమలు వివరించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థ ప్రసాలు ఎండోమెంట్ అధికారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మల్లూరు శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ల్ పూజారి సమ్మయ్య ఎర్రంగారి సురేష్, అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ, పవన కుమారచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వయోవృద్ధులపై వేధింపుల నివారణకు పూనుకోవాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** పెద్దవారు కుటుంబాలకు పునాదుల్లాంటి వారని వారిని గౌరవించుకోవడం, వారిని వేధింపుల నుండి కాపాడడం అందరి బాధ్యత అని గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ అన్నారు. ప్రపంచ వయోవృద్ధులపై వేధింపుల వ్యతిరేక దినోత్సవం సంధర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వారి బాగోగులు అడిగితెలుసుకున్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం కఠిన చట్టాలు ఉన్నాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భూక్యా రమేష్ నాయక్, వయోవృద్ధులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై సదస్సులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ అంబేద్కర్ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ సదస్సులో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అన్ని రాజకీయ పార్టీల బూతు స్థాయి బిఎల్ ఏ లకు ఎస్ ఐ ఆర్ పై నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో 51 డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున బిఎల్ఏ సభ్యులు డివిజన్ ఇంచార్జ్ డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అద్యక్షులు నాయిని లక్ష్మి రెడ్డి, కొండా నాగరాజు మొదలైన వారు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలం పరిధిలో గల అప్పాజీపల్లి గ్రామ పాఠశాల విద్యార్థులకు మంగళవారం పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేసిన సర్పంచ్ గందలి రవి ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహకారం ఎప్పుడూ ఉంటుందని ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శోభ సంగమేశ్వర్, ప్రధానోపాధ్యాయులు రూపేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాల పంపిణీతో సేంద్రియ సాగు

**ప్రజాపక్షం/కొల్చారం :** కొల్చారం మండలంలో రైతులను సేంద్రియ సాగు వైపు ప్రోత్సాహించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జీలుగు విత్తనాలను 50 శాతం సబ్సిడీ పై పంపిణీ చేయడం జరిగిందని ఏఓ శ్వేత కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల తగ్గుతున్న భూసారాన్ని పెంచే లక్ష్యంతో విత్తనాలను పంపిణీ చేస్తున్నాట్లు స్పష్టం చేశారు. జీలుగు పంటను పూతకు ముందే నెలలో కలియదున్నడం ద్వారా భూసారం పెరగడంతో పాటు, సూక్ష్మ జీవుల వృద్ధి, తెగుళ్ల నియంత్రణ, రసాయన ఎరువుల విని యోగం తగ్గడం, నేలలో నీటి నిల్వ సామర్థ్యం మెరుగుపడుతుందని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు నిజాంపేట్ మండలంలో కరెంటు అంతరాయం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల వ్యాప్తంగా నిజాంపేట నస్కల్ చల్మెడ సబ్‌స్టేషన్ పరిధిలో రేపు అనగా బుధవారం రోజున ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంటు ఉండదని విద్యుత్ శాఖ ఏఈ గణేష్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ముందస్తు జాగ్రత్తగా కరెంటులో సమస్యలు రాకుండా ఆయాగ్రామాలలో కరెంటు ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు చేపట్టామని అందుకుగాను సంబంధించిన గ్రామల ప్రజలు రాంపూర్, నస్కల్, నగరం, నందగోకులం, చల్మెడ, నందిగామ, బుచ్చిరాజు పల్లి, తిప్పనగుల్ల, రాయిలాపూర్ గ్రామాలలో బుధవారం రోజున కరెంటు అంతరాయం ఉంటుందిని ఆయన తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం, ఉప సర్పంచ్ ఆకుల మహేందర్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాంగని యాదగిరి, గ్రామ సెక్రెటరీ శ్యామల, వార్డు మెంబర్ స్వామి, అంగన్‌వాడి సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, మోహన్, మమత, నవీన్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

### జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

### వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మంగళవారం ఎల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బీట్ వ్యవస్థ అమలు, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించి, సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఎక్కువ కేసులను రాజీ ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ కి సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా లోక్ అదాలత్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలను తెలుసుకొని, ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట సీఐ లు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎస్సై రాజు, సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పిస్తే ఇంటిపన్ను నల్లాపన్నుమాఫీ

### బైరాన్‌పల్లి గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య

### ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి బైరాన్‌పల్లి గ్రామసభ కీలక నిర్ణయం



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** బైరాన్‌పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య, పాలకవర్గం సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం బైరాన్‌పల్లి ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, మండల ఎంఈవో మీనాంజనేయులు సమక్షంలో గ్రామ సర్పంచ్ రాజమల్లయ్య అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. విద్యాభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా గ్రామసభలో సర్పంచ్, పాలకవర్గం కలసి పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై కృషిచేస్తామని, కొత్త అడ్మిషన్లకు గ్రామపంచాయితీ నుంచి ప్రత్యేక ప్రోత్సాహకంగా, ఇంటిపన్ను, నల్లాపన్నులను మాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ ప్రతిపాదనకు గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య మాట్లాడుతూ, ''మన ఊరు మన బడి.... మనమే కాపాడుకుందాం'' అనే నినాదంతో గ్రామ ప్రజలు అందరు ముందకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి గ్రామ భవిష్యత్తుకు ఎంతో అవసరమని సర్పంచ్ బర్మ రాజమల్లయ్య పేర్కొన్నారు. గ్రామంలో విద్యాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని అన్నారు. గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యభివృద్ధికి తోడ్పడాలని సర్పంచ్ కోరారు. ప్రభుత్వపాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా గ్రామ అభివృద్ధికి బాటలు వేయవచ్చని సర్పంచ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తెలజిర సిద్దులు, వార్డు సభ్యులు పెర్క రమేష్, జంగిటి మనోజ్, దాసరి సుగుణ, కత్తుల రాజు, పులిగిల్ల లలిత,కాలి జంపన్న, కొత్తపల్లి బాపురాజు, మోటం వినోద్, పుష్పాల సింధుప్రియ, అధికారులు ఎంపీవో మోహన్, ఎంఈవో మీనాజనేయులు, గ్రామ కార్యదర్శి కట్కూరి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ఉమేష్, మహిళ సంఘాల ప్రతినిధులు, వెలుగు సీఏలు, గ్రామ ప్రముఖులతో పాటుగా, యువత, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రోత్సాహానికి ధూల్మిట్ట మండలం బైరాన్‌పల్లిలో ఆ గ్రామం గ్రామసభ ద్వార తీసుకున్న ఈ నిర్ణయం విద్యారంగంలో ఆదర్శంగా నిలుస్తుందని పులువురు మండల విద్యాప్రముఖులు, బైరాన్‌పల్లి గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలనే సంకల్పంతో గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం విశేషం.

# ఉపాధి హామీ పనులు పరిశీలన





**ప్రజాపక్షం/మద్దూరు :** సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద గ్రావెల్ రోడ్డు పనులను మండల అభివృద్ధి అధికారి (ఎంపిడివో) రామ్ మోహన్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉపాధి హామి పథకం ద్వారా లభించే 90 రోజుల ఉపాధి ప్రయోజనాలపై ఎంపిడివో అవగాహన కల్పించారు. అలాగే ఉపాధి హీమీ పథకం కింద 05 జూన్ 2026వ నాటి ఉపాధి హామి కార్మికుల వేతనాలు మంజూరు అయినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దూరు ఏపీఓ మంజుల రెడ్డి, పంచాయితీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ పరశురాములు,రైతులు,ఇందిరమ్మ లబ్దిదారులు ఉపాధి హామి కార్మికులు తదితరులు పాల్గోన్నారు.

## ఎంఈఓ చేతులమీదుగా అక్షరభ్యాసం...



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎంఈఓ బుచ్యానాయక్ చేతులమీదుగా అక్షరబ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ప్రతీఒక్కరు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజేంద్రుల మమతనర్సింలు, ఏఏపీసీ చైర్మన్ భవాని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సిరి సీడ్స్ యాజమాన్యం చేయూత



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్రాఢ్థలకు సిరి సీడ్స్ పరిశ్రమ యాజమాన్యం విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అందరి కోరిక మేరకు పాఠశాలకు త్వరలో టీవీతో పాటు వాటర్ ఫిల్టర్, వాలంటీర్‌ను కూడా నియమించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యం, పాఠశాల చైర్మన్ భవాని, ఉపాధ్యాయులు విత, సిరి సీడ్స్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రానికి చెందిన గుజ్జ నరసయ్య, ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజిల బియ్యం రూ. 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మట బాబు, సీనియర్ నాయకులు నసీరుద్దీన్, వై వెంకటేశం, మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ, పంజా మహేందర్, పంజా బాబు, రాజిరెడ్డి, సుధాకర్, సురేష్ నాయక్, గుజ్జ నవీన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బిఆర్ఎస్ పార్టీ ఆవగాహన సదస్సును విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే సతీష్‌బాబు పిలుపు

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** నేడు హుస్నాబాద్ పట్టణంలో నియోజకవర్గ స్థాయి భారత రాష్ట్ర సమితీ ప్రజాప్రతినిధులకు, మాజీ ప్రజాత్రినిధులకు బూత్‌లేవల్ ఎజెంట్లుకు కార్యకర్తలకు ఎస్ ఐ ఆర్, సభ్యుత్వ నమోదుపై ఆవగాహన సదస్సు నిర్వహించనున్నందున ఈ కార్యక్రమంలో భారతరాష్ట్ర సమితి కుటుంబసభ్యులు సకాలంలో హజరై కార్యక్రమంను విజయవంతం చేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితెల సతీష్‌బాబు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. హుస్నాబాద్ పట్టణంలోని కోర్టు దగ్గర సాయి గార్డెన్ ఏ / సీ లో నిర్వహించు సదస్సుకు బిఆర్ ఎస్ మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, మాజీ ఎం పి కెప్టెన్ లక్ష్మి కాంతా రావు, బోయినిపెల్లి వినోద్‌కుమార్, మాజీ మంత్రి టి జీవన్‌రెడ్డి బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు , కరీంనగర్ జిల్లా పార్టీ ఆధ్యక్షులు రామకృష్ణారావులు పాల్గోంటారని సతీష్‌బాబు తెలిపారు.

## వేగవంతంగా డిసిల్టేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వేగవంతంగా డీసిల్టేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని బల్దియా ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం హన్మకొండ పరిధిలోని జవహర్ కాలనీ, ప్రెసిడెంట్ స్కూల్, రాజాజీనగర్, నయిమ్‌నగర్ ప్రాంతాలలోని నాలాలను ప్రత్యేకాధికారి నేరుగా పరిశీలించి సమర్థవంతంగా పూర్తి చేయడానికి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసిల్టేషన్ పూర్తి చేసుకున్న నాలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ మాట్లాడుతూ కొద్ది స్థాయిలో డిసిల్టేషన్ పెండింగ్‌లో ఉన్న ప్రాంతాల్లో కూడా వెంటనే పూర్తి చేయించి, అవసరమున్న ప్రాంతాలలో లోతుగా డీసిల్టేషన్ చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎం హెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పసర పోలీస్‌స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మంగళ వారం నాడు అధికారులతో కలిసి పసర పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎస్పీ స్టేషన్ లో ఐదు ఎస్ విధానాన్ని సమర్థ వంతంగా అమలు చేయాలని సూచించారు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని రిసెప్షన్ సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు వెంటనే సహాయం అందించాలి ముందస్తూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు అలాగే వరదల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహించాని ఆదేశించారు ఈతనిఖీ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్ పసర సిఐ దయాకర్ ఎస్ఐ తాజుద్దీన్‌లు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ఎంఇఒ రవికుమార్



**ప్రజాపక్షం/నెక్కొండ:** జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నెక్కొండ మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో నెక్కొండలో ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సిబిఎస్‌సి అనుమతులు లేకుండా ఆ పేరుతో ప్రచారం చేయరాదని, ఫీజుల వివరాలను పాఠశాల నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే పాఠశాలల పేర్లలో టెక్నో, డిజి వంటి పదాలను ఉపయోగించరాదన్నారు. పాఠశాల పరిసరాల్లో మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యకలాపాలు లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులకు యూనిఫాం, నోట్‌బుక్స్, షూష్ విక్రయించరాదని, పాఠ్య పుస్తకాలను మాత్రమే డిఈఓ అనుమతి మేరకు ఎంఆర్‌పి ధరలో విక్రయించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జెన్‌జె యువ కాంక్లేవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/రాయపర్తి:** GENZ యువ కాంక్లేవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్ అన్నారు. మండల కేంద్రంలో ని బిజెపి కార్యాలయంలో బిజెవైఎం మండలాధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు GENZ యువ కాంక్లేవ్ అనే కార్యక్రమాన్ని ఈ నెల 20న జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలనలో భారత్ సంకల్ప GENZ యువకుల సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో 12 సంవత్సరాలుగా పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ యువతీ యువకుల కోసం వారి ఉపాధి కోసం స్టాండప్ ఇండియా, మేకింగ్ ఇండియా, ముద్ర లోన్స్, పిఎంఈజిపి లోన్స్ వంటి కార్యక్రమాలను చేపట్టి పెద్దయెత్తున ఉపాధి అవకాశాలు ఇచ్చారని అన్నారు. దేశ భద్రత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా దేశంలో ఎటువంటి బాంబు పేలుళ్లు లేకుండా సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత దేశ పరిస్థితులలో కొన్ని విచ్ఛిన్నకర శక్తులు నరేంద్ర మోడీ ఓటు ద్వారా ఎదురుకోలేక ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని వివిధ రకాల పేర్లతో కృత్రిమ ఉద్యమాలు చేపట్టి దేశంలో శాంతి భద్రతలను దెబ్బతీయాలని చూస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా యువకులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, కావున GENZ యువత ఒక్క తాటిపైకి వచ్చి నరేంద్ర మోడీకి అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెండ్యాల గణేష్, శివనేత్ర, సిద్దు, సందీప్, శ్రీకాంత్, రోహిత్ పాల్గొన్నారు.

## రోడ్డు పనులు చేపట్టాలని బిఆర్‌ఎస్ ధర్నా



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** రోడ్డ పనులు చేపట్టాలని 365 జాతీయ రహదారిపై బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం మంగళవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మేడేపల్లి క్రాస్ రోడ్డు వద్ద చేపట్టారు . ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎంఎల్‌ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్థానిక ఎంఎల్‌ఎ దొంతి మాధవరెడ్డి ఆనాడు బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో తెచ్చిన నిధులను కక్ష కట్టి గ్రామాలలో రోడ్ల పనులు చేపట్టలేదని విమర్శించారు. నల్లబెల్లి మండలంలోని మేడేపల్లి, రాంపూర్, గొల్లపల్లి, కొండాపూర్, ఆసరవెల్లి గ్రామాల ప్రజలు రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరక యాతన పడవలసిన దుస్థితి ఏర్పాడిందన్నారు. స్థానిక ఎంఎల్‌ఎ దొంతి మాధవ రెడ్డి స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మొబైల్ శిలఫలాకాలతో ప్రజలను మోసం చేశారన్నారు . కక్ష్య సాధింపు చర్యలకు పాల్పకుండా నాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో మంజూరైన రోడ్లు పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సొంత కంపెని కాంట్రాక్టు పనులు చేసుకోవాడానికి పెద్ద రోడ్ల పనులు చేస్తు గతంలో టెండర్ దక్కించుకున్న కాంట్రక్టర్లను బెదిరించారని ఆరోపించారు . ఇకనైన కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రమత్తు వదిలి గ్రామాల అభివృద్ధి పై శ్రద్ధ పెట్టాలన్నారు . ఈ కార్యక్రమంలో నర్సంపేట బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ తక్కళ్లపల్లి రవిందర్‌రావు, నల్లబెల్లి బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, బిఆర్‌ఎస్ మండల పార్టీ నాయకులు గందె శ్రీనివాస్ గుప్త ,ఇంగ్లీ శివాజీ, సర్పంచులు రవి, పులి రమేష్ , మేడేపల్లి, రాంపూర్ ,గొల్లపల్లి ,కొండాపూర్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అభిజీత్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు**

**ప్రజాపక్షం/వరంగల్ :** లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడిన నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం జైపూర్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిజెపి వ్యవస్థాపకుడు అబిజీత్ పై జరిగిన దాడిని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరైనా సరే పార్టీలు స్థాపించవచ్చు, వారి ఆశయాలను సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవచ్చు, ప్రజా సమస్యల పరిష్కారానికై ఉద్యమాలను ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించవచ్చు.

అమెరికాలో చదువుకున్న విద్యార్థి అభిజీత్ కాక్రోచ్ జనతా పార్టీని స్థాపించిన వెంటనే రెండు కోట్లకు పైగా విద్యార్థి యువకులు నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో ఆ పార్టీకి మద్దతు పలకడం, అది గిట్టని బిజెపికి చెందిన కొందరు అభిజీత్‌ని హత్య చేస్తామని, ఇండియాలో ఉన్న వారి కుటుంబ సభ్యులను కూడా వదిలిపెట్టమని చేసిన బెదిరింపులు లెక్క చేయక స్వదేశానికి వచ్చిన అభిజీత్ ఢిల్లీ, పూణే తదితర ప్రాంతాల్లో సభలు సమావేశాలు నిరసన ప్రదర్శనలలో పాల్గొని పాలకుల విద్యార్థి నిరుద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ యువతను చైతన్య పరుస్తున్న కార్యక్రమాలలో భాగంగా సోమవారం జైపూర్‌లో నిరసన ప్రదర్శనలో పాల్గొన్న అభిజీత్‌పై దుండగుడు దాడి చేసి కొట్టడం, నేను జాతీయ వాదిని అని ప్రకటించడం చూస్తే దాడి వెనకాల ఎవరున్నారో అర్ధమౌతుందన్నారు. అభిజీత్ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్య వాదులంతా తీవ్రంగా ఖండించాలన్నారు. ఈ దాడిపై సమగ్ర విచారణ జరపాలని, దాని వెనకాల ఎంతటి పెద్ద వారున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు

## బాలికపై అత్యాచారాన్ని ఖండిస్తూ రజక సంఘాల నిరసన ర్యాలీ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఖమ్మం జిల్లాలో 12 ఏళ్ళ రజక బాలికపై జరిగిన అత్యాచారం, హత్యాయత్నం ఘటనను ఖండిస్తూ రజక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్‌లో పెద్దయెత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. వరంగల్ హెడ్ పోస్టాఫీస్ నుండి చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడు ఎండి గౌస్ పాషాపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో వేగంగా విచారణ జరిపి మరణదండన విధించాలని కోరారు. రాష్ట్రంలో రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు అట్రాసిటీ చట్టాన్ని అమలు చేసి రజకులకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నూతన కంటి ఆనందం, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల భిక్షపతి, ఐఎంఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ చల్లగురుగుల దళపతి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వరాజు రాజ్ కుమార్, వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు శనిగరం శ్రీధర్, మాజీ కార్పొరేటర్ బస్వరాజు కుమార్, జిల్లా నాయకులు సురేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎఐకెఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా 14వ మహాసభలను జయప్రదం చేయాలి



సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి రాచర్ల బాలరాజు

**ప్రజాపక్షం/వరంగల్ :** ఈనెల 18వ తేదీన నర్సంపేట పట్టణంలో జరుగే ఉమ్మడి వరంగల్ జిల్లా అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) 14వ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు కోరారు. వరంగల్ పట్టణంలోని ఖిలా వరంగల్ పడమర కోట తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ 18వ తేదీన జరుగు మహాసభకు సంఘం అధ్యక్షులు జక్కుల తిరుపతి అధ్యక్షత వహిస్తారని ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఐఎఫ్‌టియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గట్టి కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పూలక్క తదితరులు హాజరై ప్రసంగించనున్నారన్నారు. అనంతరం నూతన కార్యవర్గం ఏర్పాటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బండి వెంకటేశ్వర్లు, పుప్పాల రవీందర్, ఎండి అక్బర్, బండి రవి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి చల్లా నాగిరెడ్డి మృతి

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్ల నాగిరెడ్డి అనారోగ్యంతో హన్మకొండలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రజా సేవ పట్ల అంకితభావంతో పనిచేసిన నాగిరెడ్డి స్థానిక ప్రజల ఆదరణ పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మృతికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, నాగిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. నాగిరెడ్డి మృతితో నెక్కొండ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నాగిరెడ్డి అంత్యక్రియలు బుధవారం స్వగ్రామం నెక్కొండలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.